శబరిమాత విగ్రహ ప్రతిష్ఠాపన పూజలు

హోమం నిర్వహిస్తున్న భక్తులు

బోథ్, ఫిబ్రవరి 21 : కుచులాపూర్ గ్రామంలో బుధవారం శబరిమాతాజీ విగ్రహ ప్రతిష్ఠాపనను పురస్కరించుకొని హోమం నిర్వహించారు. రెండో రోజు గణపతి పూజ, పుణ్యాహవాచనం, స్థాపిత దేవతా హవనం నిర్వహించారు. ఆశ్రమ ఆవరణలో ఏర్పాటు చేసిన హోమ పూజలో దంపతులు పాల్గొన్నారు. భక్తులు ఆలపించిన భజన సంకీర్తనలు అలరించాయి. భక్తులను ఉద్దేశించి స్వాములు ప్రవచనాలు బోధించారు. అన్నదాన కార్యక్రమంలో భక్తులంతా సహపంక్తి భోజనాలు చేశారు. శబరి మాతాజీ విగ్రహానికి తులభారం నిర్వహించారు. బంగారంగా కొలిచే బెల్లాన్ని పంచిపెట్టారు. కార్యక్రమంలో ఆశ్రమ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

పౌష్టికాహారమే భవితకు రక్ష

మాట్లాడుతున్న మండల విద్యాధికారి శ్రీనివాస్

జైనథ్, ఫిబ్రవరి 21: పౌష్టికాహారమే భవితకు రక్ష అని మండల విద్యాధికారి శ్రీనివాస్, పాఠశాలల సముదాయ ప్రధానోపాధ్యాయుడు లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం ఆడ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. విద్యార్థులు తయారు చేసిన పలు రకాల వంటల రుచులను చూసి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి తరం ఆహారపు అలవాట్లలో ఆరోగ్యకరమైన ఆహారం ప్రాముఖ్యతకు ఈ ఫుడ్ ఫెస్టివల్ అద్దం పడుతుందని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లావణ్యను అభినందించారు. మండల విద్యాధికారిగా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాస్‌ను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు శంకర్ రెడ్డి, ఉపాధ్యాయులు, ఎస్ ఎంసీ చైర్మన్ పాల్గొన్నారు.

సీఐ, ఎస్ఐలకు సన్మానం

అధికారులకు శుభాకాంక్షలు తెలుపుతున్న కళాశాల బృందం

నేరడిగొండ, ఫిబ్రవరి 21 : మండల కేంద్రంలోని శ్రీ సాయి చైతన్య కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం సీఐ భూమేశ్, ఎస్ఐ శ్రీకాంత్‌ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఇక్కడ ప్రిన్సిపాల్ రాజ్‌కిరణ్ రెడ్డి, అధ్యాపకులు కార్తీక్, శేఖర్, రవి, తదితరులు ఉన్నారు.

గంజాయి పట్టివేత

ఆదిలాబాద్ రూరల్, ఫిబ్రవరి 21 : అక్రమంగా గంజాయి తరలిస్తున్న ముగ్గురిని అరెస్ట్ చేసిన ఘటన మావల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. మావల ఎస్ఐ విష్ణు వర్ధన్ వివరాల ప్రకారం.. ఆదిలాబాద్‌లోని సుభాష్‌నగర్ సమీపంలో బ్రిడ్జి వద్ద పోలీసులు వాహన తనిఖీలు చేస్తున్న క్రమంలో ఓ ఆటోలో మగ్గురు వ్యక్తులు అక్రమంగా గంజాయి తరలిస్తుండగా వారిని పట్టుకున్నారు. వారి వద్ద నుంచి 1200 గ్రాముల గంజాయి, ఆటో స్వాధీనం చేసుకున్నారు. బాబా ఖాన్, సాజీద్ బీ, మడావి రాముపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★హైదరాబాద్‌లో అర్జెంటుగా కొండాపూర్‌కి సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. మంచి జీతం, భోజనం, వసతి కలదు. సంప్ర: 9392663777, 9246663777, 9290003999.
NT-313897-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

పల్లె ప్రకృతి..చేతల్లో వికృతి

ఉమ్రి పల్లె ప్రకృతి వనంలో ఎండిన మొక్కలు

- ఎండిపోతున్న మొక్కలు
- పట్టించుకోని అధికారులు

నార్నూర్, ఫిబ్రవరి 21 : నార్నూర్ మండలంలోని 23 గ్రామ పంచాయతీల్లో పల్లె ప్రకృతి వనాలు ఏర్పాటు చేశారు. గ్రామానికి దూరంగా ఉండడంతో నీరు కూడా పోసే వారు లేక మొక్కలు ఎండుముఖం పట్టాయి. ప్రత్యేకాధికారులు, పంచాయతీ కార్యదర్శులు, మండల స్థాయి అధికారుల పర్యవేక్షణ లోపంతోనే పల్లె ప్రకృతి వనంలో, హరితహారంలో నాటిన మొక్కల ఎండిపోతున్నాయని గ్రామాల ప్రజలు చెబుతున్నారు. ఇప్పటికైనా గ్రామాల్లో ప్రత్యేకాధికారుల పాలనలో పల్లె ప్రకృతి వనాలను ప్రజలు సేద తీరేలా అందుబాటులోకి తీసుకురావాలని కోరుతున్నారు. ఈ విషయంపై ఎంపీవో ఆనంద్‌ను ఫోన్‌లో సమాచారం తెలుసుకోగా పల్లె ప్రకృతి వనాల్లో మొక్కలు ఎండిపోకుండా చూసే బాధ్యత పంచాయతీ కార్యదర్శులదే..వనంలో మొక్కలు ఎండిపోకుండా చర్యలు తీసుకుంటాం. నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఉపాధి పనులు సద్వినియోగం చేసుకోవాలి

పనుల వివరాలు అడిగి తెలుసుకుంటున్న డీఆర్‌డీవో

నేరడిగొండ, ఫిబ్రవరి 21 : ఉపాధి హామీ పనులను కూలీలు సద్వినియోగం చేసుకోవాలని డీఆర్‌డీవో సాయన్న సూచించారు. బుధవారం బుగ్గారం(బీ), నేరడిగొండ గ్రామాల్లో చేపట్టిన ఉపాధి హామీ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు. గ్రామాల్లో పనులకు కూలీలు ఎక్కువగా హాజరయ్యేలా చూడాలని సిబ్బందికి సూచించారు. అనంతరం మస్టర్లను పరిశీలించారు. ఆయన వెంట ఎంపీడీవో రజ్వీర్, ఏపీవో వసంత్‌రావ్, పంచాయతీ కార్యదర్శి రాఘవేంద్ర, సిబ్బంది సంతోష్, వినోద్, శంకర్, కూలీలు ఉన్నారు.

టీఎస్ యూటీఎఫ్ నిరసన

యూటీఎఫ్ నాయకులతో మాట్లాడుతున్న డీఈవో ప్రణీత

ఆదిలాబాద్ రూరల్, ఫిబ్రవరి 21 : ఇటీవల జరిగిన ఉపాధ్యాయ సంఘాలతో నిర్వహించిన సమావేశంలో తమను ఆహ్వానించకపోవడాన్ని టీఎస్ యూటీఎఫ్ నాయకులు ఆదిలాబాద్ డీఈవో కార్యాలయం ఎదుట బుధవారం నిరసన చేపట్టారు. తమను ఎందుకు ఆహ్వానించలేదని డీఈవో ప్రణీతను నిలదీశారు. ఏఎస్వో నియామక విషయంలో ఏకపక్షంగా వ్యవహరించారని దుయ్యబట్టారు. వెంటనే క్షమాపణ చెప్పాలని రాష్ట్ర కార్యదర్శి వెంకట్ డిమాండ్ చేశారు. అనంతరం డీఈవో ఇకముందు అలాంటి పొరపాట్లు జరగవని చెప్పడంతో ఆందోళన విరమించారు.

మున్సిపల్ కార్మిక సంఘం కార్యవర్గం ఎన్నిక

ఆదిలాబాద్ రూరల్, ఫిబ్రవరి 21 : ఆదిలాబాద్ మున్సిపల్ ఏఐటీయూసీ అనుబంధ కార్మిక సంఘాన్ని ఎన్నుకున్నారు. మున్సిపల్ కార్యాలయ ఆవరణలో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఏఐటీయూసీ నాయకులు కుంటాల రాములు, రాజు ఆధ్వర్యంలో కార్మిక సంఘం గౌరవాధ్యక్షుడిగా కాంతారావ్, అధ్యక్షుడిగా చిరంజీవి, ప్రధాన కార్యదర్శిగా రాజలింగు, ఉపాధ్యక్షులుగా శ్రీనివాస్, రాజన్న, లక్ష్మి, కోశాధికారిగా సురేశ్‌తో పాటు పూర్తిస్థాయి కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

జిల్లా స్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్

ఆదిలాబాద్ రూరల్, ఫిబ్రవరి 21 : జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకల్లో భాగంగా జిల్లా స్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్‌ను బుధవారం ఏర్పాటు చేశారు. జిల్లా కేంద్రంలోని డైట్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షలో మండల స్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు పాల్గొని పరీక్ష రాశారు. ఆన్‌లైన్ విధానంలో పరీక్షలు నిర్వహించగా ఇందులో ఉత్తమంగా నిలిచిన వారిని రాష్ట్రస్థాయి పోటీలకు పంపనున్నారు. డీఈవో ప్రణీత కార్యక్రమానికి హాజరై విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలందించాలి

రికార్డులు పరిశీలిస్తున్న జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి కిషన్

బజార్‌హత్నూర్, ఫిబ్రవరి 21: పశువులకు ఎప్పటికప్పుడు మెరుగైన వైద్య సేవలందించాలని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి కిషన్ అన్నారు. బుధవారం మండ కేంద్రంలోని ప్రాథమిక పశువైద్యాశాలను ఆయన తనిఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం పశువైద్యాధికారి పర్వేజ్‌తో మాట్లాడారు. మండలంలోని పశువులకు అందిస్తున్న సేవలపై ఆరా తీశారు. గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహిస్తూ పశువుల పెంపకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు వివరించాలని సూచించారు. పశుసంవర్ధక శాఖ ద్వారా అందించే దాణా, గడ్డివిత్తనాలు రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి పర్వేజ్, సిబ్బంది పాల్గొన్నారు.

చదువుతోనే ఉజ్వల భవిష్యత్

- బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్

ఇచ్చోడ: లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే జాదవ్ అనిల్

ఇచ్చోడ, ఫిబ్రవరి 21 : చదువుతోనే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన వార్షికోత్సవ వేడుకలకు ఆయన హాజరై మాట్లాడారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని సూచించారు. కార్యక్రమంలో ఇచ్చోడ, బోథ్ ఎంపీపీ నిమ్మల ప్రీతమ్‌రెడ్డి, తుల శ్రీనివాస్, డీఐఈవో రవీందర్, ప్రిన్సిపాల్ గణేశ్ కుమార్, ఆదిలాబాద్ ప్రిన్సిపాల్ భగవాండ్లు, తాంసి ప్రిన్సిపాల్ సుందర్‌శ్యాం, ఇంద్రవెల్లి ధన్‌రాజ్, సూపరింటెండెంట్ మోసిన్, మాజీసర్పంచ్ పాండు, ఎంపీటీసీ సుభాష్, అధ్యాపకులు, పాల్గొన్నారు.

నష్టపరిహారం చెక్కులు అందజేత

బోథ్, ఫిబ్రవరి 21 : మండలంలోని పిప్పల్‌ధరి గ్రామానికి చెందిన రైతు ఉయిక దేవ్‌రావ్, కంటేగాం గ్రామానికి చెందిన రైతు రాథోడ్ భీంరావ్ పశువులు చిరుత పులి దాడిలో మృతి చెందాయి. వీరికి అటవీ శాఖ ఆధ్వర్యంలో రూ.15 వేల చొప్పున నష్టపరిహారం కింద మంజూరు అయ్యాయి. సంబంధిత చెక్కులను బుధవారం ఎమ్మెల్యే జాదవ్ అనిల్ వారికి అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ తుల శ్రీనివాస్, బీఆర్ఎస్ మండల కన్వీనర్ నారాయణ రెడ్డి, మాజీ సర్పంచ్‌లు తిరుమల్ గౌడ్, బీ శ్రీధర్ రెడ్డి, ఫారెస్ట్ రేంజ్ అధికారి ప్రణయ్, ఎఫ్ఎస్‌వో సుందర్, ఎఫ్ బీవో నాగోరావ్ పాల్గొన్నారు.

సేవాలాల్ మహారాజ్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలి

బోథ్, ఫిబ్రవరి 21 : శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్‌ను బంజారాలు స్ఫూర్తిగా తీసుకోవాలని బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ అన్నారు. సోనాలలో నిర్వహించిన సేవాలాల్ మహారాజ్ జయంతికి ఆయన హాజరై పూజలు చేశారు. కార్యక్రమంలో బంజారా సేవ సమితి నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

భీంపూర్, ఫిబ్రవరి 21 : పిప్పల్‌కోటి గ్రామంలో నిర్వహిస్తున్న వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ పాల్గొన్నారు. స్వామి వారిని దర్శించుకున్నారు. వేదపండితులు ఎమ్మెల్యేను ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ అభివృద్ధికి, ఆధ్యాత్మికత వికాసానికి తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఇక్కడ జడ్పీటీసీ కుమ్ర సుధాకర్, వైస్ఎంపీపీ గడ్డం లస్మన్న, మాజీ సర్పంచ్ కేమ కళ్యాణి, మాజీ ఉపసర్పంచ్ దొంతుల సుభాష్, బీఆర్ఎస్ మండల కన్వీనర్ మేకల నాగయ్య, నాయకులు గంగయ్య, నరేందర్, సంజీవ్‌రెడ్డి, కేదారేశ్వర్‌రెడ్డి, షేక్ అఫ్రోజ్, వివిధ గ్రామాల భక్తులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన డీఆర్‌డీవో

నేరడిగొండ, ఫిబ్రవరి 21: బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్‌ను నేరడిగొండలోని ఆయన నివాసంలో డీఆర్‌డీవో సాయన్న బుధవారం కలిశారు. మొక్కను అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట ఎంపీడీవో రజ్వీర్, ఏపీవో సంత్‌రావ్, సిబ్బంది ఉన్నారు.

కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

ఇచ్చోడ(సిరికొండ), ఫిబ్రవరి 21: సిరికొండలోని తహసీల్ కార్యాలయంలో 25 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు ఎమ్మెల్యే జాదవ్ అనిల్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ నెరవేర్చాలన్నారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్ డబ్బులతో పాటు తులం బంగారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ విజయ్‌కుమార్, డిప్యూటీ తహసీల్దార్ ఉపేందర్, ఎంపీడీవో బాల గంగాధర్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

బోథ్: దేవ్‌రావ్‌కు చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే జాదవ్ అనిల్

మహిళలు ఆర్థికంగా ఎదగాలి

సోలార్ డ్రైయర్‌ను ప్రారంభిస్తున్న నాబార్డ్ డీడీఎం అబ్దుల్ రాహుఫ్

ఉట్నూర్ రూరల్, ఫిబ్రవరి 21: మహిళలు ఆర్థికంగా ఎదగాలని నాబార్డ్ డీడీఎం అబ్దుల్ రాహుఫ్ అన్నారు. బుధవారం కొత్తగూడ(జీ) గ్రామంలో సీసీఎఫ్ స్వచ్ఛంద సంస్థ అధ్వర్యంలో నాబార్డ్ ఆర్థిక సహాయంతో ఏర్పాటు చేసిన సోలార్ డ్రైయర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఎదగడానికి నాబార్డు ద్వారా ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని అన్నారు. అందుకు వారు ఎంచుకున్న స్కీంపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. అందుకు తగ్గట్టుగా శిక్షణ ఎంతో అవసరమని అన్నారు. అనంతరం ఘన్‌పూర్, రాంనగర్, లక్షెట్టిపేట గ్రామాల్లోని స్వయం సహాయక సంఘాలకు చెందిన 90 మంది శిక్షణ పొందగా వారికి ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో సీపీఎఫ్ సంస్థ ఎస్పీవో సత్య, ఎఫ్‌పీవో డైరెక్టర్ జాకు, తులసీరాం, శ్యాంరావ్, సీపీఎఫ్ సంస్థ అధికారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

బుడుందేవ్ జాతర ప్రారంభం

ఉట్నూర్ రూరల్, ఫిబ్రవరి 21 : శ్యాంపూర్ గ్రామంలో వెలసిన బుడుందేవ్‌కు మెస్రం వంశీయులు ఈ నెల 15వ తేదీన పూజలు చేశారు. బుధవారం జాతర ప్రారంభించారు. ఇక్కడికి చుట్టు పక్కల మండలాల నుంచి ప్రజలు తరలివస్తున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి అనంతరం జాతరలో వారికి కావాల్సిన సామగ్రిని కొనుగోలు చేస్తున్నారు.

పూజలు చేస్తున్న భక్తులు

మౌలిక వసతుల కల్పనే లక్ష్యం

జైనథ్, ఫిబ్రవరి 21 : మండలంలోని 42 గ్రామ పంచాయతీ పరిధిలోని ఆయా గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని జడ్పీటీసీ తుమ్మల అరుంధతి వెంకట్ రెడ్డి అన్నారు. బుధవారం లేఖర్‌వాడ గ్రామంలో జాతీయ ఉపాధి హామీ పథకం కింద రూ.4 లక్షలతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గిమ్మ సంతోష్, మాజీ ఎంపీపీ తల్లెల చంద్రయ్య, మాజీ సర్పంచ్ దౌలత్, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కెనాల్‌లో కాలు జారి పడి వృద్ధురాలి మృతి

జైనథ్, ఫిబ్రవరి 21 : సాత్నాల కుడి కాల్వ (కెనాల్)లో బుధవారం మధ్యాహ్నం మండలంలోని మేడిగూడ(ఆర్) గ్రామానికి చెందిన బోడకుంట సుశీల (90) ప్రమాదవశాత్తు కాలు జారి కెనాల్‌లో పడి మృతి చెందింది. గ్రామస్తులు, పోలీసుల వివరాల ప్రకారం.. సుశీల భర్త విఠల్ కొన్ని సంవత్సరాలు క్రితం మృతి చెందగా మతిస్థిమితం కోల్పోయింది. ఈ క్రమంలో ప్రతి రోజూ మేడిగూడ గ్రామానికి వెళ్తు వస్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది. మృతురాలికి నలుగురు కుమారులు, ఒక కుమార్తె ఉంది. మృతురాలి పెద్ద కొడుకు గంగన్న ఫిర్యాదు మేరకు ఎస్ఐ పురుషోత్తం సంఘటన స్థలానికి చేరుకొని శవ పంచనామా చేశారు. మృతదేహాన్ని జిల్లా కేంద్రంలోని మార్చురి గదికి పంపించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

నేడు జిల్లాకు రానున్న మాదిగల జోడో యాత్ర

ఎదులాపురం, ఫిబ్రవరి 21 : మాదిగలకు ఎస్సీ వర్గీకరణలో 12 శాతం రిజర్వేషన్ సాధించుటకు పిడమర్తి రవి నాయకత్వం చేపట్టిన మాదిగల జోడో యాత్ర గురువారం జిల్లా కేంద్రానికి చేరుకోనుందని మాదిగ జేఏసీ జిల్లా నాయకుడు మల్యాల మనోజ్ అన్నారు. బుధవారం స్థానిక అంబేద్కర్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. హైదరాబాద్ నుంచి ప్రారంభమైన మాదిగల జోడో యాత్ర జిల్లా కేంద్రానికి చేరుకొని కేఆర్కే కాలనీలో సమావేశం ఉంటుందన్నారు. జిల్లాలోని మాదిగలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో జేఏసీ నాయకుడు నక్కరాందాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి జువ్వాక నర్సింహులు, ప్రచార కార్యదర్శి తార రవికుమార్, నాయకులు శ్రీనివాస్, మల్లేశ్, రాజేశ్వర్ పాల్గొన్నారు.

రైతుల సమస్యల పరిష్కారానికి కృషి

మాట్లాడుతున్న మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి

బోథ్, ఫిబ్రవరి 21 : బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలోని రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి అన్నారు. బుధవారం మార్కెట్ కమిటీ నూతన చైర్మన్‌తో పాటు వైస్ చైర్మన్ ఆడె వసంతరావ్, పాలకవర్గ సభ్యులు బాధ్యతలు తీసుకున్నారు. మార్కెట్ యార్డులో మరిన్ని సౌకర్యాలు కల్పిస్తామన్నారు. అనంతరం చైర్మన్‌తో పాటు పాలకవర్గ సభ్యులను ప్రత్యేక శ్రేణి కార్యదర్శి ఎన్ మహానోహర్ శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బోథ్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆడె గజేందర్, జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి ప్రపుల్ చందర్ రెడ్డి, ఎంపీటీసీ మహేందర్, నాయకులు, రైతులు, మార్కెట్ కమిటీ సిబ్బంది పాల్గొన్నారు.

3,93,545 క్వింటాళ్ల పత్తి కొనుగోలు

బోథ్, ఫిబ్రవరి 21: బోథ్ మార్కెట్ కమిటీ పరిధిలో సీసీఐ, ప్రైవేట్ వ్యాపారులు బుధవారం వరకు 25,704 మంది రైతులకు చెందిన 3,93,545.18 క్వింటాళ్ల పత్తిని కొనుగోలు చేశారు. వీటిలో ప్రైవేట్ వ్యాపారులు 4171 మంది రైతులకు చెందిన 46,308 క్వింటాళ్లు, సీసీఐ వారు 21,533 మంది రైతులకు చెందిన 3,47,237.18 క్వింటాళ్ల పత్తిని కొన్నారు. జిన్నింగ్ మిల్లుల వారీగా బోథ్‌లోని స్వప్నలో సీసీఐ 45, 869.13, ప్రైవేట్‌లో 2276.76, రాఘవేంద్రలో సీసీఐ 57, 807.66, ప్రైవేట్‌లో 16,589.40, సాయిదత్తాలో సీసీఐ 55,435.85, ప్రైవేట్‌లో 13,371.04, పొచ్చెరలోని సాయిబాబాలో సీసీఐ 65,137.54, ప్రైవేట్‌లో 9,691.47, సోనాలలోని గురుసాహెబ్‌చందాలో సీసీఐ 66,449.15, ప్రైవేట్‌లో 4354.02, నేరడిగొండలోని దర్శన్ ఇండస్ట్రీస్‌లో సీసీఐ ఆధ్వర్యంలో 56,537.85 క్వింటాళ్ల పత్తిని కొనుగోలు చేశారు.

పకడ్బందీగా పదో తరగతి పరీక్షలు నిర్వహించాలి

ఆదిలాబాద్ రూరల్, ఫిబ్రవరి 21 : పదో తరగతి వార్షిక పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని డీఈవో ప్రణీత అధికారులకు సూచించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని డైట్ కళాశాలలో పదో తరగతి పరీక్షల నిర్వహణ అధికారులతో సమావేశం నిర్వహించారు. మార్చి 18 నుంచి పరీక్షలు ఉంటాయని చెప్పారు. జిల్లా వ్యాప్తంగా 53 కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు, మొత్తం 10,401 మంది విద్యార్థులు హాజరవుతారని తెలిపారు. అరగంట ముందే విద్యార్థులు కేంద్రాలకు చేరేలా చూడాలని సూచించారు.

ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు అన్ని ఏర్పాట్లు

ఆదిలాబాద్ రూరల్, ఫిబ్రవరి 21 : ఈ నెల 28 నుంచి ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి రవీందర్ కుమార్ తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆర్టీసీ, విద్యుత్, వైద్య శాఖ సమన్వయంతో ఏర్పాట్లు చేపడుతున్నామన్నారు. జిల్లా వ్యాప్తంగా 30 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. అధికారిక వెబ్‌సైట్ ద్వారా విద్యార్థులు హాల్‌టికెట్లను పొందవచ్చని సూచించారు.

కొలతల ప్రకారం పనులు చేయాలి

బజార్‌హత్నూర్, ఫిబ్రవరి 21: ఉపాధి హామీ పథకంలో భాగంగా ఇచ్చిన కొలతల ప్రకారం పనులు చేపట్టాలని ఏపీవో శ్రీనివాస్ సూచించారు. బుధవారం దిగ్నూర్ గ్రామంలో కొనసాగుతున్న ఉపాధి హామీ పనులను ఆయన పరిశీలించారు. జాబ్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి పని కల్పించాలని సంబంధిత ఫీల్డ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు, టీఏలకు సూచించారు. ఆయన వెంట టెక్నికల్ అసిస్టెంట్లు, కూలీలు ఉన్నారు.

జిల్లా స్థాయి పోటీల్లో విద్యార్థిని ప్రతిభ

తాంసి, ఫిబ్రవరి 21 : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని బిందుజ జిల్లా స్థాయిలో జరిగిన నేషనల్ సైన్స్ డేలో ఏర్పాటు చేసిన సైన్స్ క్విజ్ పోటీలో ద్వితీయ బహుమతి సాధించినట్లు ఎంఈవో శ్రీకాంత్ తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థినితో పాటు గైడ్ ఉపాధ్యాయులు ఉమా మహేశ్వర్‌ను ఉపాధ్యాయ బృందం అభినందించారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

నార్నూర్, ఫిబ్రవరి 21 : కొత్తపల్లి(హెచ్) గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా మంజూరైన రూ.14లక్షలతో చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణానికి బుధవారం మాజీ సర్పంచ్ చౌహాన్ దిగంబర్, గ్రామ పెద్దలు భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. పనుల్లో నాణ్యత లోపించకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో దిలీప్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

నర్సాపూర్ (జే) గ్రామంలో ..

ఉట్నూర్ రూరల్, ఫిబ్రవరి 21: నర్సాపూర్ (జే) గ్రామంలో చేపడుతున్న సీసీ రోడ్డు పనులను గ్రామ పటేల్ ఆత్రం కిషన్‌రావు ప్రారంభించారు. కార్యక్రమంలో దంతన్‌పల్లి గ్రామాధ్యక్షుడు మహ్మద్ షరీఫ్, జుగాదిరావ్, మాజీ సర్పంచ్ విశ్వనాథ్, గ్రామస్తులు పాల్గొన్నారు.